క్లుప్తంగా

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజునాయక్, తదితరులు

కౌడిపల్లి(నర్సాపూర్): కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రాజునాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాయిలాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కురుమ శేకులు, జెడ్పీటీసీ కవిత, ఎంపీడీఓ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు రామాగౌడ్, మండల వైద్యాధికారి శ్రీకాంత్, డాక్టర్ సృజన, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్‌కు సన్మానం



సాయిరాంను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

చేగుంట(తూప్రాన్): పదోతరగతిలో మండల టాపర్‌గా నిలిచిన సాయిరాంను గురువారం సన్మానించారు. చందాయిపేట ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థి సాయిరాం 10 జీపీఏ సాధించగా, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్, ఎంపీటీసీ వెంకటలక్ష్మీ, నాయకులు భాగ్యరాజ్ పాల్గొన్నారు.

53వ రోజుకు చేరిన దీక్షలు



దీక్షలో వివిధ సంఘాల నేతలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో నిర్వహిస్తున్న దీక్షలు గురువారం 53వ రోజుకు చేరుకున్నాయి. అఖిలపక్షం ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం డివిజన్ ప్రకటించేవరకు ఆందోళన విరమించేది లేదన్నారు. యువజన సంఘాలు, వ్యాపార సంఘాలు, కుల సంఘాలు దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.

కప్ కైవసం



కప్‌తో క్రీడాకారులు

రామాయంపేట(మెదక్): సీఎం కప్ క్రీడల్లో రామాయంపేటకు చెందిన యువజ్యోతి ఫుట్‌బాల్ టీం కప్ కైవసం చేసుకుంది. గురువారం ఎంపీపీ బిక్షపతి, ఎంపీడీఓ ఉమాదేవి క్రీడాకరులకు కప్‌తోపాటు ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి నుంచి పారిశుధ్య వారోత్సవాలు

నర్సాపూర్: నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 19 నుంచి పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. త్వరలో వర్షాకాలం సీజన్ ప్రారంభం కానున్నందున మున్సిపాలిటీ పరిధిలో మురికి కాలువలు, రోడ్లను శుభ్రపర్చడంతో పాటు వీధి దీపాల మరమ్మతులు, మంచినీటి ట్యాంకుల శుభ్రం, పైపులైన్లు మరమ్మతులు చేస్తామని తెలిపారు. పట్టణంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.

బహుమతుల అందజేత

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటనరసింహారెడ్డి, చల్మెడ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీలు లహరి రెడ్డి, బాల్‌రెడ్డి, నాగరాజు, మావురం రాజు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది విఠల్, నర్సింలు, బీఆర్‌ఎస్ నాయకులు కిష్టారెడ్డి, లక్ష్మి నర్సింలు, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేబ్రిడ్జి సీజ్

రామాయంపేట(మెదక్): ధాన్యం తూకంలో తరుగు రావడంతో తూనికలు, కొలతల శాఖ అధికారి సుధాకర్ గురువారం సాయంత్రం పట్టణంలోని ఒక రైసుమిల్లుకు సంబంధించిన వేబ్రిడ్జిని సీజ్ చేశారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు తాను డీసీఓ కరుణతో కలిసి పలు వేబ్రిడ్జిలు తనిఖీ చేశామన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫర్టిలైజర్ దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని, ప్రభుత్వ అనుమతులు ఉన్న ఎరువులు, విత్తనాలనే అమ్మాలని ఏఓ బాల్‌రెడ్డి సూచించారు. గురువారం చిలప్‌చెడ్‌లో ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్టాక్‌ను పరిశీలించడంతో పాటు రికార్డులు తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణాల్లో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ మహ్మద్‌గౌస్, సొసైటీ సీఈఓ పోచయ్య, రైతు సేవా కేంద్రం నిర్వాహకులు శ్రీనివాస్, రమేశ్ ఉన్నారు.



స్టాక్ వివరాలు తెలుసుకుంటున్న ఏఓ బాల్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): కల్తీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏఓ స్వప్న పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లి రైతు వేదికలో మండలంలోని ఎరువులు, విత్తన డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలు, ఎరువుల మాత్రమే విక్రయించాలని సూచించారు. రైతులకు అధిక దిగుబడులు వస్తాయని మాయమాటలు చెప్పి కల్తీ విత్తనాలు అంటగట్టవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తారాబాయ్, ఏఎస్ఐ శ్రీనివాస్, ఏఈఓలు రాజశేఖర్‌గౌడ్, సృజన, దివ్య వివిధ గ్రామాల ఎరువులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

మనోహరాబాద్‌లో..

మనోహరాబాద్(తూప్రాన్): రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని నర్సాపూర్ ఏడీఏ సురేఖ సీడ్ డీలర్లను హెచ్చరించారు. గురువారం మండలపరిధిలోని పలు ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతువేదికలో సీడ్ డీలర్స్, ఎరువుల దుకాణదారులు, ప్రాసెసింగ్ యూనిట్ పర్సన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, ఏఎస్ఐ చంద్రమోహన్, సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ పర్సన్, దుకాణదారులు, సీడ్ డీలర్లు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో..

టేక్మాల్(మెదక్): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే అమ్మాలని వ్యవసాయాధికారి రాంప్రసాద్ తెలిపారు. గురువారం టేక్మాల్ రైతు వేదికలో రాంప్రసాద్ ఆధ్వర్యంలో రైతులు, ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం జరిగింది. ఏఎస్ఐ దయానంద్, ఏఈఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కౌడిపల్లి: ఎరువుల డీలర్లకు అవగాహన కల్పిస్తున్న ఏఓ స్వప్న

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

శివ్వంపేట(నర్సాపూర్): వాహనాలు నడిపే వారందరు తప్పకుండా నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ శ్రీనివాస్ సూచించారు. గురువారం శివ్వంపేటలో వాహనదారులు, ప్రజలకు రోడ్డు నిబంధనలు, ఆన్‌లైన్ మోసాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తండ్రిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనానికి సంబంధించి పూర్తి పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి లాటరీ వచ్చిందని ఓటీపీ చెప్పాలని అడిగితే స్పందించొద్దని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఘనంగా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పణ



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

తూప్రాన్: మండల పరిధిలోని నర్సంపల్లిలోలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం బోనాలు సమర్పించారు. చివరిరోజు కావడంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యుడు చంద్రయ్య, నాయకులు నల్ల సత్తయ్య, రాజు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

రామాయంపేట(మెదక్): పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడీపై రైతులకు అందజేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ అన్నారు. గురువారం సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రంతో కలిసి ఆయన విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఈఓ నర్సింలు, ఆగ్రో రైతు సేవా కేంద్రం ప్రతినిధి రమణ తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): చేగుంట ఆగ్రోస్ సేవాకేంద్రంలో సబ్సిడీపై గురువారం జీలుగ విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై 30 కేజీల బస్తా 843 రూపాయలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఏఈఓలు మాధవి, శోభారాణి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శతరుద్రం, శివ కల్యాణం

మెదక్ మున్సిపాలిటీ : బ్రాహ్మణ మాసశివరాత్రి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మెదక్‌లో శత రుద్రం, శివ కల్యాణం ఘనంగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది బ్రాహ్మణులు, వారి కుటుంబసభ్యులు, భక్తులు హాజరయ్యారు. దేశాయిపేట లింగమూర్తి, వైద్య శ్రీనివాస్, శ్రీవాండ్ల, శ్రీనివాస్, శ్రీవాండ్ల కృష్ణమూర్తి, రామారావు నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న బ్రాహ్మణులు

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

నర్సాపూర్ రూరల్: కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బంది పెట్టొద్దని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని చిన్నచింతకుంట కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తూకం వేసే విధానాన్ని పరిశీలించారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేశ్‌గౌడ్, ఏపీఎం మార్గం గౌరీశంకర్, సీసీ ప్రవీణ, సీఏలు లక్ష్మి, నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఎస్టీ గురుకుల స్పోర్ట్స్ స్కూల్‌లో దరఖాస్తుల ఆహ్వానం

చేగుంట(తూప్రాన్): చేగుంట ఎస్టీ గురుకుల స్పోర్ట్స్ స్కూల్‌లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని గిరిజన గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు 5వతరగతిలో చేరేందుకు అర్హులని, దరఖాస్తులు ఈనెల 25 చివరి గడువన్నారు.

◆ పరామర్శ

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం వల్లూరు గ్రామానికి చెందిన లింగంగౌడ్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన కుటుంబ సభ్యులను గురువారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెరకు శ్రీనివాసరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట పార్టీ మండలశాఖ ప్రధాన కార్యదర్శి వినోద్, నాయకులు నవీన్, అప్సర్, రాజు, తిర్మలయ్య, స్వామి ఉన్నారు.

◆ నేడు అన్నదాన కార్యక్రమం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ ఆలయం వద్ద శుక్రవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు పబ్బ రమేశ్‌గుప్తా ముందుకు రావడంతో అందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, బగలాముఖి ట్రస్ట్ సభ్యుడు శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పేర్కొన్నారు.

◆ నేడు కొట్టాలలో ఉచిత వైద్య శిబిరం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి ఉసిరికపల్లి పంచాయతీ కొట్టాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఎంపీటీసీ సత్తిరెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయత్రం 4 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు అందజేస్తారని పేర్కొన్నారు. సమీప గ్రామాల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

◆ క్రీడాకారులకు సన్మానం

నర్సాపూర్ రూరల్: సీఎం కప్ టోర్నమెంట్‌లో వాలీబాల్, కబడ్డీలో మండలస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన పెద్ద చింతకుంట గ్రామ క్రీడాకారులను గురువారం గ్రామ నాయకులు బాలరాజ్, రాములు, నగేశ్, శ్రవణ్ కుమార్, విజయ్, నరేశ్, రాజాగౌడ్ సందీప్, మల్లేష్ కలిసి సన్మానించారు.

◆ ముగిసిన 'కంటి వెలుగు'

మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరం గురువారంతో ముగిసింది. 4004 మందికి పరీక్షలు నిర్వహించగా, 582 మందికి రీడింగ్ అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రియాంక, ఏఎస్ఎంలు వరలక్ష్మి, స్వర్ణలత పాల్గొన్నారు.

◆ అందరికీ 'దళితబంధు' ఇవ్వాలి

గజ్వేల్‌రూరల్: అభివృద్ధిలో భాగస్వాములై భూములు కోల్పోయిన దళితులందరికీ దళితబంధు అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడిస్వామి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్‌లో చేపట్టిన ప్రాజెక్టుల్లో దళితులు విలువైన భూములను కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో రైల్వేలైన్, డంపింగ్‌యార్డుతో పాటు కాల్వల కోసం దళితులకు చెందిన సుమారు 45ఎకరాల వరకు భూసేకరణ చేపట్టారని గుర్తు చేశారు. ఆ భూమల ధరలు విపరీతంగా పెరిగినా ఎకరాకు రూ.10.50లక్షల పరిహారం మాత్రమే చెల్లించారని తెలిపారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టకుండా సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఉత్తమ ఏపీఎంగా పెంటాగౌడ్



ఏపీఎం పెంటాగౌడ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ రాజర్షిషా తదితరులు

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ ఏపీఎం పెంటాగౌడ్ ఉత్తమ ఏపీఎంగా ఎంపికయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన పనుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాలో ఫలితాలు రాబట్టినందుకు కలెక్టర్ రాజర్షిషా చేతుల మీదుగా ఉత్తమ ఏపీఎంగా సన్మానం చేశారన్నారు.

ఆలయ నిర్మాణాలకు వితరణ

మనోహరాబాద్(తూప్రాన్): దేవాలయ నిర్మాణాలకు పలువురు నిధులు సమకూర్చారు. దాతలు గురువారం వితరణ చేశారు. మండలంలోని కాళ్లకల్‌లో పెద్దమ్మగుడి దేవాలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన వీరబోయిన శ్రీశైలం జ్ఞాపకార్థం ఆయన కుమారులు రూ.1.21 లక్షల నగదు ముదిరాజ్ సంఘం సభ్యులు శ్రీశైలం, సత్యనారాయణ, దాచారం నాగరాజు, నరేష్, ఊట్ల నాగరాజులకు అందజేశారు.

గౌతోజిగూడెంలో హనుమాన్ దేవాలయ మరమ్మతులకు హైదరాబాద్‌కు చెందిన త్రిపురనేని యోగి–దివ్య దంపతుల తరఫున పర్కిబండ గ్రామానికి చెందిన చింతల ఆనంద్ రూ. 51 వేల నగదు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేణుకుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు నర్సింలు, వెంకటేష్, నాయకులు ఆనంద్, మైసయ్య, నర్సింలు, మహేష్ పాల్గొన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

పెద్దశంకరంపేట(మెదక్): దళితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. ఈనెల 22న సంగారెడ్డిలో చేపట్టబోయే శాంతియుత యాత్ర గోడపత్రికను గురువారం ఎంఆర్‌పీఎస్ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య మాదిగ, నారాయణఖేడ్ తాలుకా ఇన్‌చార్జ్ మేతరి గంగారాం, సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ బంజేపల్లి అనిల్‌కుమార్, పేట మండల అధ్యక్షుడు రోమాల సాయిలుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దామోదర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పున్నయ్య, రజకసంఘం జిల్లా కార్యదర్శి నారాయణ, శివకుమార్, బాలరాజు, లక్ష్మయ్య, నరేష్, వేణు, ఆశయ్య, అనిల్, కిష్టయ్య తదితరులున్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిలప్‌చెడ్(నర్సాపూర్): పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల ప్రత్యేకాధికారి మహ్మద్ ఖాసీం అన్నారు. గురువారం మండలంలోని అజ్జమర్రి, బండపోతుగల్, గంగారం, ఫైజాబాద్ గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేయించడంతో పాటు మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్‌బాల్స్ వేయించామని తెలిపారు. అనంతరం ఫైజాబాద్‌లో కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మమత, పరశురాంరెడ్డి, ఇస్తారి, మనోహర, అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి ఖాసీం

ఆ భూమిని మాకే కేటాయించాలి

నర్సాపూర్ రూరల్: తాతల కాలం నుంచి కబ్జాలో ఉండి రాళ్లు కొట్టుకొని బతుకుతున్న భూమిని మాకే కేటాయించాలని మండలంలోని గొల్లపల్లికి చెందిన 30 మందికి పైగా వడ్డెర కుటుంబాలు గురువారం నర్సాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 70 ఏళ్లుగా కబ్జాలో ఉండి రాళ్లు కొట్టుకొని బతుకుతున్న మాకు కొంతమంది గ్రామస్తులు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. విచారణ చేపట్టి కనీసం గుంట భూమి లేని వడ్డెర కుటుంబాలకు భూమి కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై తహసీల్దార్ ఆంజనేయులును వివరణ కోరగా రాళ్లు కొట్టుకునే భూమిని కేటాయించడం సాధ్యం కాదని చెప్పారు. పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న వడ్డెర కుటుంబాలు

అండగా నిలిచిన మిత్రులు

రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేత

తూప్రాన్: మరణించిన ఓ స్నేహితుడికి అండగా నిలిచింది మిత్రబృందం. యావపూర్ గ్రామానికి చెందిన బ్రహ్మచారి ఇటీవల మరణించాడు. అతనికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారికి తోటి మిత్రులు రమేష్ ముదిరాజ్ (వర్గల్ ఉప సర్పంచ్), భాస్కర్ (శాకారం ఉపసర్పంచ్), లక్ష్మణ్, యతీష్ గౌడ్‌లు బ్రహ్మచారి కుటుంబ సభ్యులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.



యావపూర్‌లో స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

బొడ్మట్‌పల్లిలో బీఆర్‌ఎస్ జెండావిష్కరణ



జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ స్వరూప. చిత్రంలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్

టేక్మాల్(మెదక్): బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా గురువారం మండలంలోని బొడ్మట్‌పల్లి చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంల సమక్షంలో గ్రామ సర్పంచ్ స్వరూప దశరథ్‌గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డప్పుదరువులకు కార్యకర్తలతో పాటు అందోల్ ఎమ్మెల్యే నృత్యాలు చేశారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

మెదక్ కలెక్టరేట్: సీఐటీయూ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ దిష్టిబొమ్మను మెదక్ పట్టణంలో గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన బీజేపీ తీరు ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, మమత, గీత తదితరులు పాల్గొన్నారు



బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ దిష్టిబొమ్మ దహనంలో నేతలు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ లక్ష్మణ్

రేగోడ్(మెదక్): ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మణ్ కోరారు. రేగోడ్, కొత్వాన్ పల్లిలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, వైస్‌చైర్మన్ రాధాకిషన్, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ గొల్ల నర్సింలు, కోఆప్షన్ సభ్యుడు చోటుమియా, గాన నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం

టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కలాలి స్వరూప గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజ్మీర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి పరిశీలించారు. కాంటాలు తర్వగా జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. తహసల్దార్ సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ స్వామి, నాయకులు నర్సింలు, బాల్‌రెడ్డి, ఎల్లం, నాగోజీ ఆయన వెంట ఉన్నారు.

సమాచారం ఇవ్వడం లేదని నేతల ఆవేదన



సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల బీఆర్‌ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమన్వయ లోపంతో పార్టీకి నష్టం వాటిల్లుతుందని గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో పలువురు అధికార పార్టీ నేతలు వాపోయారు. జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు తమ, తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. తమను పట్టించుకోవడం లేదని, పార్టీ సమావేశాలకు సంబంధించి సమాచారం కూడా ఇవ్వడం లేదని కొందరు వాపోయారు. త్వరలో నార్సింగిలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి ఈనెల 21న నిర్వహించనున్న సమావేశానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరవుతారని, మండల పరిధిలోని అన్ని గ్రామాలనుంచి కార్యకర్తలు తరలి రావాలని నాయకులు సూచించారు. సమావేశంలో ఎంపీపీ చిందం సబిత, వైస్ ఎంపీపీ సుజాత, మండల రైతుసమితి అధ్యక్షుడు లింగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాబు, పట్టణశాఖ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ అశోక్, పాల్గొన్నారు.